# వాస్తవం డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం 06.11.2025









# మంత్రివర్గంలో భారీ మార్పులు



# నిజమేనా?



కె.ఆర్ ఉన్నమాట

## 'సౌత్‌ఫస్ట్' ఆంగ్ల న్యూస్ పోర్టల్ కథనంలో నిజమెంత?

- కొండా,పొన్నం,కోమటిరెడ్డిలను తప్పించడం కుదిరే పనేనా?
- సీఎం దగ్గరున్న ముఖ్యశాఖల భర్తీ ఎప్పుడు?
- విద్య,మున్సిపల్,హోంశాఖల మంత్రులెక్కడ?
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్ తప్పదా?
- పార్టీ అధిష్టానం ఓ అంచనాకు వచ్చిందా?
- సౌత్‌ఫస్ట్ కథనం ఉద్దేశ్యం అదేనా?
- ఐటీ మంత్రి దుద్దిళ్లకు ప్రమోషన్ నిజమేనా?


వివరాలు..03లో..


**జూబ్లీహిల్స్** ఉప ఎన్నిక తర్వాత తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో భారీ మార్పులు జరగబోతున్నాయని, జూబ్లీహిల్స్ పోలింగ్ అనంతరం ఏ క్షణమైనా మంత్రివర్గంలో మార్పులు సంభవిస్తాయని,మంత్రుల శాఖల్లోనూ భారీ మార్పులు ఉంటాయని హైదరాబాద్ కేంద్రంగా నడుపుతున్న ప్రముఖ ఆంగ్ల న్యూస్‌పోర్టల్ 'సౌత్‌ఫస్ట్' ఓ సంచలన కథనాన్ని ప్రచురించింది.ఈ కథనాన్ని ఆ పోర్టల్ ఫౌండర్ జీఎస్ వాసు రాశారు.ఆ కథనం ప్రకారం.. రాష్ట్ర మంత్రి వర్గంలో రెండు ఖాళీలున్నాయని, కొత్తగా ముగ్గురిపై వేటు పడనున్నదని వివరించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ పదవులు కోల్పోతారని కథనంలో రాశారు.



### వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా..

## హైదరాబాదీ మహిళ గజాలా హాష్మీ



అమెరికాలో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు తమ సత్తా చాటారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్ నగర మేయర్‌గా భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక వర్జీనియాలో జరిగిన ఎల్జీ ఎన్నికల్లో మరో భారత సంతతికి చెందిన మహిళ సత్తా చాటారు.వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మె జారిటీతో గెలుపొందారు. హాష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమె రికన్ గజాలా. ఈమె భారత సంతతికి చెందిన మహిళే కాదు.. హైదరాబాద్ వాసి కూడా.గజాలా హాష్మీ.. 1964లో హైదరాబా ద్‌లో జియా హాష్మీ, తన్వీర్ హాష్మీ దంపతులకు జన్మించారు. తన బాల్యాన్ని మలక్‌పేట్‌లోని తన అమ్మమ్మ ఇంట్లో గడిపారు. నాలుగేళ్ల వయసులో తన తల్లి, సోదరుడితో కలిసి గజాలా అమెరికాలోని జార్జియాకు వలస వెళ్లారు. ఆమె తండ్రి అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఓ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పని చేసేవారు. ఇక గజాలా.. జార్జియా సదరన్ విశ్వవిద్యాలయంలో బీఏ ఆనర్స్ చదివారు. అట్లాంటాలోని ఎమరి వర్సిటీ నుంచి సాహిత్యంలో పీహెచ్‌డీ చేశారు. వివాహం అనంతరం గజాలా 1991లో రిచ్‌మండ్ ప్రాంతానికి మారారు.


SRK GREEN ENERGY


## హర్యానాలో

# ఓట్ల చోరీ

### ➤ బీజేపీది ఫేక్ విక్టరీ



- అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లేసిన బ్రెజిల్ మోడల్
- 25 లక్షల ఫేక్ ఓట్లతో బీజేపీ విజయం
- హర్యానాలో ప్రతి 8మంది ఓట్లలో ఒకరు నకిలీ ఓటరు
- బీజేపీ గెలుపు కోసం ఎన్నికల సంఘం సాకారం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

**2024** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 25 లక్షల ఫేక్ ఓట్లతో బీజేపీ విజయం సాధించినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం వైఖరిని ఖండిస్తూ బుధవారం ఆయన ఢిల్లీలో మాట్లాడారు. హర్యానాలో ఉన్న ఓటర్లలో ప్రతి 8 మంది ఓట్లలో ఒకరు నకిలీ ఓటరు ఉన్నట్లు ఆరోపించారు. బీజేపీ విజయం కోసం ఎన్నికల సంఘం సహకరిస్తున్నట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. డూప్లికేట్, ఫేక్ ఓటర్లతో బీజేపీ విజయానికి ఈసీ సహకరిస్తున్నట్లు విమర్శించారు. ఫేక్ ఓట్లకు సంబంధించిన ఫోటోలు, రికార్డులను ఆయన మీడియాకు చూపించారు.


2లో

# హర్యానాలో ఓట్ల చోరీ

## ➤ బీజేపీది ఫేక్ విక్టరీ



- అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లేసిన బ్రెజిల్ మోడల్
- 25 లక్షల ఫేక్ ఓట్లతో బీజేపీ విజయం
- హర్యానాలో ప్రతి 8మంది ఓట్లలో ఒకరు నకిలీ ఓటరు
- బీజేపీ గెలుపు కోసం ఎన్నికల సంఘం సాకారం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

**2024 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 25 లక్షల ఫేక్ ఓట్లతో బీజేపీ విజయం సాధించినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం వైఖరిని ఖండిస్తూ బుధవారం ఆయన ఢిల్లీలో మాట్లాడారు. హర్యానాలో ఉన్న ఓటర్లలో ప్రతి 8 మంది ఓట్లలో ఒకరు నకిలీ ఓటరు ఉన్నట్లు ఆరోపించారు. బీజేపీ విజయం కోసం ఎన్నికల సంఘం సహకరిస్తున్నట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. డూప్లికేట్, ఫేక్ ఓటర్లతో బీజేపీ విజయానికి ఈసీ సహకరిస్తున్నట్లు విమర్శించారు. ఫేక్ ఓట్లకు సంబంధించిన ఫోటోలు, రికార్డులను ఆయన మీడియాకు చూపించారు.**

**న్యూఢిల్లీ:** 2024 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 25 లక్షల ఫేక్ ఓట్లతో బీజేపీ విజయం సాధించినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం వైఖరిని ఖండిస్తూ బుధవారం ఆయన ఢిల్లీలో మాట్లాడారు. హర్యానాలో ఉన్న ఓటర్లలో ప్రతి 8 మంది ఓట్లలో ఒకరు నకిలీ ఓటరు ఉన్నట్లు ఆరోపించారు. బీజేపీ విజయం కోసం ఎన్నికల సంఘం సహకరిస్తున్నట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. డూప్లికేట్, ఫేక్ ఓటర్లతో బీజేపీ విజయానికి ఈసీ సహకరిస్తున్నట్లు విమర్శించారు. ఫేక్ ఓట్లకు సంబంధించిన ఫోటోలు, రికార్డులను ఆయన మీడియాకు చూపించారు. ఫేక్ ఓటర్ల జాబితాలో బ్రెజిల్ దేశ మోడల్ కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. రాయ్‌లోని ఓ పోలింగ్ బూత్‌లో ఆ మోడల్ సుమారు 22 సార్లు ఓటు వేసినట్లు రాహుల్ ఆరోపించారు. ఆ మోడల్‌కు చెందిన అఫీషియల్ సోషల్ మీడియా పేజీని కూడా చూపించారు. హర్యానా ఓటర్ల జాబితాలో ఓ మహిళ పేరు 223 సార్లు ఉన్నట్లు మరో ఉదాహరణ ఇచ్చారు రాహుల్. ఉత్తరప్రదేశ్‌కు చెందిన బీజేపీ నేత లు.. హర్యానాలో ఓట్లు వేసినట్లు ఉన్న రికార్డుల ను కాంగ్రెస్ నేత ప్రజెంట్ చేశారు.ఓట్ల జాబితా నుంచి డూప్లికేట్ ఓట్లను ఎన్నికల సంఘం ఎందుకు తొలగించడం లేదని, ఎందుకంటే అది బీజేపీ విజయానికి కారణం అవుతుందని రాహుల్ గాంధీ అన్నారు. హర్యానా ఎన్నికల సమయంలో ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ విజయాన్ని సూచించాయని, కానీ బీజేపీ గెలవడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. హర్యానా ఎన్నికల ఓటర్ల జాబితా నుంచి 3.5 లక్షల ఓట్లను ఈసీ తొలగిం చిందన్నారు. దీంట్లో చాలా మంది ఓటర్లు 20 24 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసినట్లు ఆయన తెలిపారు. హర్యానాలో ఎన్నికలు జరగలేదని, అక్కడ దోపిడీ జరిగిందన్నారు. తాను చేస్తున్న ఆరోపణలకు ఈసీ రికార్డులే సాక్ష్యాలు అని, వాటి చెక్ చేసి, మన ఎన్నికల తీరు ఎలా ఉం టుందో మీకు చూపిస్తున్నట్లు రాహుల్ పేర్కొన్నా రు. ఇలాంటి వ్యవస్థ పరిశ్రమగా మారిందని, దీన్ని ఇతర రాష్ట్రాల్లో వాడే అవకాశం ఉన్నట్లు ఆరోపించారు. బీహార్‌లోనూ ఇదే జరుగుతుందని, ఈ వ్యవస్థను మార్చలేమని, ఎందుకంటే ఓటర్ల జాబితా చివరి నిమిషంలో తయారవుతుందని, ఇది ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని చంపడమే అన్నారు.

# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్..

## నెంబర్ వన్ ర్యాంకుల్లో అభిషేక్ శర్మ, వరుణ్ చక్రవర్తి

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. టీమిండియా యువ బ్యాటర్స్ అభిషేక్ శర్మ నెంబర్ వన్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ఈ ఎడమచేతి వాటం బౌలర్ ఆసియా కప్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లోనూ తనదైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. దాంతో నెంబర్ వన్ బ్యాటర్‌గా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. మరో టీమిండియా ఆటగాడు తిలక్ వర్మ మూడోస్థానంలో ఉన్నాడు. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఎనిమిదో స్థానంలో ఉన్నాడు. రెండోస్థానంలో ఇంగ్లండ్ ప్లేయర్ ఫిల్ సాల్ట్, నాలుగో స్థానంలో నిస్సంక (శ్రీలంక), నాలుగో స్థానంలో జోస్ బట్లర్ (ఇంగ్లండ్), ఆరోస్థానంలో ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా), ఏడోస్థానంలో టిమ్ సీఫెర్ట్ (న్యూజిలాండ్), తొమ్మిద స్థానంలో కుషాల్ పెరీరా (శ్రీలంక), పదో స్థానంలో మిచేల్ మార్ష్ (ఆస్ట్రేలియా) ఉన్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో విజయం తర్వాత పాక్ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్ మెరుగయ్యాయి. కెప్టెన్ బాబార్ ఆజం తొమ్మిదిస్థానాలు మెరుగుపరుచుకొని 30వ స్థానానికి చేరుకున్నాడు. సైమ్ అయూబ్, సల్మాన్ ఆఘా పది స్థానాలు ఎగబాకి 39, 54 స్థానాలకు చేరారు. వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హెూప్ 12వ స్థానానికి, బంగ్లాదేశ్‌కు చెందిన టాంజిద్ హసన్ 17వ స్థానానికి, ఆఫ్ఘనిస్తాన్ ద్వయం రహ్మనుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్ వరుసగా 15, 20వ స్థానాల్లో ఉన్నారు. ఇక టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అగ్రస్థానాన్ని నిలుపుకోగా.. ఆస్ట్రేలియాకు చెందిన జోష్ హెజిల్‌వుడ్ రెండుస్థానాలు మెరుగుపరుచుకొని 10వ స్థానానికి చేరాడు. బంగ్లాదేశ్‌కు చెందిన ముజీబ్ ఉర్ రెహమాన్, మహేది హసన్ 14, 17వ స్థానానికి చేరుకున్నారు. వెస్టిండీస్‌కు చెందిన జాసన్ హెూల్డర్, రోస్టన్ చేజ్ 23, 38వ స్థానానికి చేరుకున్నారు. పాక్‌తో జరిగిన సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన దక్షిణాఫ్రికా బౌలర్ కార్బిన్ బాష్ 15 స్థానాలు ఎగబాకి 38వ స్థానానికి చేరుకున్నాడు. టీమిండియా మరో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఐదు ర్యాంకులు దిగజారి 15వ స్థానానికి పడిపోయాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో పాక్ ఆటగాడు ఆయుబ్ నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు. జింబాబ్వే ప్లేయర్స్ సికందర్ రజా, వెస్టిండీస్ ప్లేయర్ రోస్టన్ చేజ్ వరుసగా రెండు, మూడో స్థానాలకు చేరుకున్నారు. టీ20ల్లో రజా 33 బంతుల్లో చేసిన సెంచరీతో ర్యాంకింగ్స్‌ను గణనీయంగా మెరుగుపరుచుకున్నాడు. టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రెండు ర్యాంకులు దిగజారి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. అలాగే, అక్షర్ పటేల్ నాలుగు ర్యాంకులు దిగజారి 170 పాయింట్లతో 15వ స్థానానికి చేరాడు. అభిషేక్ శర్మ 16వ స్థానంలో ఉన్నాడు.





# మంత్రివర్గంలో భారీ మార్పులు నిజమేనా?





కె.ఆర్ ఉన్నమాట

## 'సౌత్‌ఫస్ట్' ఆంగ్ల న్యూస్ పోర్టల్ కథనంలో నిజమెంత?

- కొండా,పొన్నం,కోమటిరెడ్డిలను తప్పించడం కుదిరే పనేనా?
- సీఎం దగ్గరున్న ముఖ్యశాఖల భర్తీ ఎప్పుడు?
- విద్య,మున్సిపల్,హోంశాఖల మంత్రులెక్కడ?
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్ తప్పదా?
- పార్టీ అధిష్టానం ఓ అంచనాకు వచ్చిందా?
- సౌత్‌ఫస్ట్ కథనం ఉద్దేశ్యం అదేనా?
- ఐటీ మంత్రి దుద్దిళ్లకు ప్రమోషన్ నిజమేనా?

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తర్వాత తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో భారీ మార్పులు జరగబోతున్నాయని, జూబ్లీహిల్స్ పోలింగ్ అనంతరం ఏ క్షణమైనా మంత్రివర్గంలో మార్పులు సంభవిస్తాయని,మంత్రుల శాఖల్లోనూ భారీ మార్పులు ఉంటాయని హైదరాబాద్ కేంద్రంగా నడుపుతున్న ప్రముఖ ఆంగ్ల న్యూస్‌పోర్టల్ 'సౌత్‌ఫస్ట్' ఓ సంచలన కథనాన్ని ప్రచురించింది.ఈ కథనాన్ని ఆ పోర్టల్ ఫౌండర్ జీఎస్ వాసు రాశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ పదవులు కోల్పోతారని కథనంలో రాశారు.**





**జూబ్లీహిల్స్** ఉప ఎన్నిక తర్వాత తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో భారీ మార్పులు జరగబోతున్నాయని,జూబ్లీహిల్స్ పోలింగ్ అనంతరం ఏ క్షణమైనా మంత్రివర్గంలో మార్పులు సంభవిస్తాయని,మంత్రుల శాఖల్లోనూ భారీ మార్పులు ఉంటాయని హైదరాబాద్ కేంద్రంగా నడుపుతున్న ప్రముఖ ఆంగ్ల న్యూస్‌పోర్టల్ 'సౌత్‌ఫస్ట్' ఓ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఈ కథనాన్ని ఆ పోర్టల్ ఫౌండర్ జీఎస్ వాసు రాశారు.ఆ కథనం ప్రకారం.. రాష్ట్ర మంత్రివర్గంలో రెండు ఖాళీలున్నాయని, కొత్తగా ముగ్గురిపై వేటు పడనున్నదని వివరించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ పదవులు కోల్పోతారని కథనంలో రాశారు. పదవులు కోల్పోయే వారి స్థానంలో కొత్తగా ముగ్గురికి అవకాశం కల్పిస్తారని, పొన్నం ప్రభాకర్ స్థానంలో అదే సామాజిక వర్గానికి చెందిన ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌కు, కొండా సురేఖ స్థానంలో బీసీ వర్గానికే చెందిన ఎమ్మెల్సీ, సినీనటి విజయశాంతి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్థానంలో నల్లగొండ నుంచే గిరిజన సామాజిక వర్గానికి చెందిన బాలునాయక్‌కు అవకాశం ఇవ్వబోతున్నట్టు పేర్కొన్నారు. బాలునాయక్‌కు పదవి ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో లంబాడాలకు సముచిత స్థానం ఇచ్చినట్టు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నదని, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా ఉన్నది లంబాడాలేన్న భావనలో పార్టీ హైకమాండ్‌లో ఉన్నదని కథనంలో ప్రస్తావించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు రెండేండ్లు గడవకముందే తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకున్నదని పార్టీ హైకమాండ్ గుర్తించినట్టు సౌత్‌ఫస్ట్ కథనం ప్రచురించింది. ఈ వ్యతిరేకత మరింత పెరగకముందే కాయకల్ప చికిత్స చేయాలని భావిస్తున్నట్టు రాసింది. ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు పెరిగిపోయాయన్న ఫిర్యాదులు బాగా పెరిగాయని, మంత్రులు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం, అధికారులతో కలిసి దందాలు చేస్తున్నట్టు పార్టీ అధిష్ఠానం గుర్తించినట్టు పేర్కొన్నది. రెండేండ్ల క్రితం కాంగ్రెస్‌కు తెలంగాణలో ఉన్న ఆదరణ ఇప్పుడు కరువైందని పార్టీ అంతర్గత సర్వేలో సైతం తేలింది. రాష్ట్ర ప్రభుత్వం, టీపీసీసీపై నమ్మకం లేక స్వతంత్రంగా హైకమాండ్ సర్వే చేయించుకున్నట్టు తెలిసింది. ఆ సర్వే ఆధారంగానే మంత్రివర్గంలో మార్పులు చేయాలని భావిస్తున్నట్టు సమాచారం.

### పొన్నంకు పీసీసీ?

సౌత్‌ఫస్ట్ కథనం ప్రకారం మహేశ్ కుమార్ గౌడ్‌కు మంత్రి పదవి ఇస్తే ఆయన స్థానంలో అదే సామాజికవర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్‌కు పీసీసీ పగ్గాలు దక్కవచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. ఇక మహేశ్ కుమార్ గౌడ్‌కు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పెద్దగా పొసగడం లేదని తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటే పార్టీ హైకమాండ్‌కు విధేయుడిగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వంలో పార్టీ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తాడని భావిస్తున్నట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మంత్రి కొండా సురేఖ ఆది నుంచీ వివాదాస్పదురాలిగానే ఉన్నారు.ఆమె గతంలో సినీనటుడు నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలు, ఆ తర్వాత ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన అన్నదమ్ములపై, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై కొండా సురేఖ కూతురు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, అవినీతి ఆరోపణలు పార్టీకి తీవ్ర నష్టం కలిగించాయన్న భావన అధిష్ఠానంలో ఉన్నది. ఇక కోమటిరెడి వెంకట్‌రెడ్డి విషయంలో ఆయన తమ్ముడు రాజగోపాల్‌రెడ్డికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మంత్రి పదవి ఇస్తారని చెప్తున్నారు. అయితే, అది ఇప్పుడే ఇస్తారా? ఆగుతారా? అన్నదానిపై స్పష్టత లేదు. అదే జిల్లాకు చెందిన బాలునాయక్‌కు మంత్రి పదవి ఇచ్చేందుకు ఇప్పుడు వెంకట్‌రెడ్డిని తప్పిస్తారని చెప్తున్నారు. ఇప్పటికే రెండు క్యాబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వాటిలో పార్టీ ఇద్దరికి అవకాశం కల్పిస్తుందని చెప్తున్నారు. అలా కల్పించే వారిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉంటారని, మున్నూరు కాపు వర్గానికి చెందిన ఆయనకు మంత్రి పదవి ఇస్తే ఉపయోగమని భావిస్తున్నట్టు సమాచారం అని ఆ కథనంలో పేర్కొన్నారు.

### దుద్దిళ్ల మినహా అందరి శాఖల్లో మార్పు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహా మంత్రులందరి శాఖల్లో భారీగా మార్పులుంటాయని సమాచారం. ఒక్క శ్రీధర్‌బాబు పనితీరు మాత్రమే బాగుందని అధిష్ఠానం అంతర్గత పరిశీలనలో తేలినట్టు తెలిసింది. శ్రీధర్‌బాబు మినహా మిగిలిన సీనియర్ మంత్రుల శాఖలను మొత్తం మార్చే అవకాశం కనిపిస్తున్నది. శ్రీధర్ బాబుకు మరికొన్ని ముఖ్యమైన శాఖల బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నదని చెప్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద ఉన్న పురపాలక, హోం, విద్యాశాఖలను కూడా ఇతరులకు కేటాయిస్తారని చెప్తున్నారని సౌత్‌ఫస్ట్ పోర్టల్ కథనంలో పేర్కొన్నారు.అయితే ఆ పోర్టల్ కథనం ప్రకారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి షాక్ తప్పదా? ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతున్నారా? అందుకే మంత్రివర్గంలో భారీ మార్పులు చేయడానికి అధిష్ఠానం కసరత్తు చేస్తోందా? అనే అనుమానం ఇప్పుడు వ్యక్తమవుతోంది.నిజానికి సౌత్‌ఫస్ట్ ఆంగ్ల పోర్టల్ కథనంలో వాస్తవం ఉండి ఉంటే మరి ఇందులో కూడా నిజం లేకపోలేదు.ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచేపక్షంలో అది పార్టీకి,రేవంత్ ప్రభుత్వానికి మంచి మైలేజీ వచ్చే విజయంగా మిగిలిపోతుంది.ఇన్ని రోజులు రేవంత్ సర్కార్ మీద తీవ్రస్థాయిలో ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణల దూకుడుకు ముకుతాడుపడుతుంది. అదేవిధంగా రేవంత్ రెడ్డికి అధిష్టానం వద్ద పలుకుబడి మరింత పెరుగుతుంది.మరి ఈ పరిస్థితుల్లో మళ్లీ కొత్త వివాదాలను రేవంత్ రెడ్డి కొనితెచ్చుకునే అవకాశం తక్కువ.ఒకేసారి పీసీసీ అధ్యక్షుడి మార్పు,మంత్రివర్గంలో ముగ్గురిని తప్పించడం అనే సాహసానికి పూనుకుంటారనుకోవడం కొంత అతిశయోక్తే.ఒకవేళ నిజంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కనుక కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయే పక్షంలో పార్టీలో అంతర్గత కుమ్ములాటలు హెచ్చుమీరుతాయి.స్వపక్షంతోపాటు విపక్షాల నుంచి రేవంత్ సర్కార్‌పై విమర్శల సునామీ ఉంటుంది.పార్టీ హైకమాండ్ వద్ద వ్యక్తిగతంగా సీఎం రేవంత్ పలుకుబడి పూర్తిగా పలచనపడిపోతుంది.మరి ఈ పరిస్థితుల్లో మంత్రివర్గ మార్పులకు ఒకేసారి పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందనేది అనుకోలేం.ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే మంత్రివర్గ విస్తరణ,భారీ మార్పులకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కారణంగా ఉంటుందనుకోవడం కూడా వాస్తవ విరుద్ధమే.త్వరలో స్థానిక ఎన్నికల సమరాన్ని ముందు పెట్టుకుని ఇప్పటికిప్పుడు మంత్రివర్గంలో మార్పులు చేస్తే దాని ప్రభావం స్థానిక పోరులో తప్పక ఉంటుందనేది కాదనలేని సత్యం.ఈ పరిస్థితులన్నింటిని బేరీజు వేసుకునే పక్షంలో సౌత్‌ఫస్ట్ ఆంగ్ల పోర్టల్ కథనంలో ఎంతో కొంత వాస్తవం ఉన్నా మంత్రివర్గంలో ఇప్పటికిప్పుడు భారీ మార్పులు ఉంటాయనే దాంట్లో నిజం లేదనిపిస్తోంది. సౌత్‌ఫస్ట్ ఆంగ్ల పోర్టల్ కథనం అనేదాంట్లో కొత్తేమీ లేదు.పైగా ఆ పోర్టల్ హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నది కావున ఇక్కడ రాజకీయ పరిణామాలపై గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తల నేపథ్యంలో రాసిందే అని అన్పిస్తోంది.మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు మరికొంతమంది మంత్రుల మీద కొన్నిరోజులుగా వార్తలు వస్తున్న విషయం తెల్సిందే.వివాదాస్పద వ్యాఖ్యలతోపాటు ఇతర అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వీరిని తప్పిస్తారని స్థానిక పత్రికల్లో కథనాలు వస్తున్నాయి.ఈ కథనాలు,ప్రచారాల ఆధారంగా సౌత్‌ఫస్ట్ అనే ఆంగ్ల పోర్టల్ కథనం ఉందని అనుకోవచ్చు.మంత్రుల శాఖల్లో భారీ మార్పులు ఉంటాయనేది కొద్దిరోజులుగా జరుగుతున్న ప్రచారం.ఇప్పటికే కీలకమైన విద్య,మున్సిపల్,హోంశాఖలకు మంత్రులే లేరు. ఈ ఖాళీల భర్తీ విషయంలో అధిష్టానమే నాన్చివేత ధోరణిలో ఉండటంతో ప్రభుత్వం పనితీరుపైన తీవ్ర ఆరోపణలు రావడానికి కారణమైంది. వాస్తవానికి సీఎం రేవంత్ దగ్గర ఉన్న ఈ శాఖల మీదనే ప్రజల్లో సరియైన అభిప్రాయం లేదు.ఈ శాఖల పనితీరు బాగోలేదని అదే మంత్రులు ఉండి ఉంటే ఈ శాఖల పనితీరు మెరుగుపడేదని దీనికి కారణం పార్టీ హైకమాండేనని పార్టీ నేతలే మండి పడున్నారు.నిజానికి ఇప్పుడు రేవంత్ మంత్రివర్గంలో ఉన్న మంత్రుల పనితీరు బాగానే ఉంది.చాలా మంది మంత్రులు తమ శాఖలకు న్యాయం చేయాలనే పట్టుదలతోనే పనిచేస్తున్నారు.కానీ బయట మాత్రం కొందరు మంత్రుల మీద ఆరోపణలు రావడం దాన్ని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం చూస్తున్నాం. వాస్తవానికి మంత్రివర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పనితీరే బాగోలేదన్నది జనాల్లో,పార్టీ నేతల్లో ఉన్న ప్రచారం.ఆయన నోటితీరుతోనే ప్రభుత్వానికి అనవసర తలనొప్పులు వస్తున్నాయనే ఆరోపణలున్నాయి. హైడ్రా, మూసీ ప్రక్షాళన,ఫోర్త్ సిటీ వంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకున్నది సీఎం రేవంత్ రెడ్డే.అదికాక మంత్రులు తన మాట వినడం లేదని,సీఎంగా తనను లెక్కచేయడం లేదని,మంత్రుల్లో అవినీతి ఉందని తమ అనుకూల మీడియా ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం ప్రచురితం అయ్యేలా చేసింది సీఎం రేవంతే నని,ఈ కథనం ద్వారా పార్టీ పరువు,సర్కార్ ప్రభ పూర్తిగా ప్రజల్లో మసకబారిందని దీనికి కారణం రేవంత్ రెడ్డి కాదా? అని ప్రశ్నించేవారు అధిక సంఖ్యలో ఉన్నారు.సీఎం హోదాలో ఉన్న వ్యక్తి మితిమీరిన ప్రసంగాలు చేయ డం,ప్రత్యర్థి పార్టీలపై బూతుల దండకం చదవడం వంటి చర్యలతో ప్రజల్లో ప్రభుత్వంపైన చులకన భావం ఏర్పడింది. సీఎం నోటివెంట నుంచే ఇలా బూతుల దండకాలు రావడం ఏంటనే ప్రశ్న సర్వత్రా ఉంది.ఇక తరచూ మీడియా చిట్‌చాట్‌ల పేరుతో ఇంటిగుట్టుని మీడియాలకు వెళ్ళగక్కడం కూడా పార్టీకి చేటుచేసే అంశమే.నిజానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గనుక ఓడిపోయే పక్షంలో దాని ప్రభావం మొదట పడేది సీఎం సీటు మీదనే.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గనుక విజయఢంకా మోగించే పక్షంలో అది రేవంత్‌రెడ్డికి ఆక్సిజన్ వంటిదే.ఈ పరిస్థితుల్లో పార్టీలోని పరిస్థితులకు కొందరు మంత్రులను బాధ్యులుగా చేయడం అనేది అసలు సమస్యలకు పరిష్కారాన్ని దాటవేయడమే అవుతుంది.ముందుగా సీఎం రేవంత్ దగ్గర ఉన్న శాఖల విషయంలో మంత్రుల ఖాళీలను భర్తీ చేయాలి.పార్టీ నామినేటెడ్ పదవుల నియామకాలను యుద్ధప్రాతిపదికన చేప ట్టాలి.పార్టీకోసం శ్రమించిన క్యాడర్‌ని పట్టించుకో వాలి.ఎందుకంటే కాంగ్రెస్ సర్కార్ వ్యతిరేక ప్రచా రం స్వంత పార్టీ క్యాడర్ నుంచే వెలుతోంది.తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ పరిస్థితి బాగుంటుందని ఆశించిన పార్టీ క్యాడర్ సంతృప్తిగా లేదు.ముందు స్వంత ఇంటిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇక సీఎం రేవంత్ రెడ్డిని ఇప్పటికిప్పుడు కుర్చీ మీద నుంచి దించేస్తారనేది కూడా వాస్తవ విరుద్ధమే.మరి కొంతకాలం ఆయనే సీఎంగా ఉండక తప్పదు.ఒకవేళ ఇదే పరిస్థితి కొనసాగితే చివరి రెండేళ్ల సమయంలో ముఖ్యమంత్రి మార్పు ఉండొచ్చు.అదేజరిగితే మంత్రివర్గంలో సమర్థవంతంగా పనిచేస్తూ, వర్గాలకు దూరంగా ఉండే నాయకుడు,వివాద రహితుడు, జనంతో రాత్రింబవళ్లు మమేకం అవుతున్న ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అత్యున్నత అవకాశం ఇస్తే బాగుంటుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.అయితే ఇప్పటికిప్పుడు ఆ ఆంగ్ల న్యూస్ పోర్టల్ చెప్పినట్లుగా జరిగే పక్షంలో అది సంచలనమే అవుతుంది.జాప్యానికి మారుపేరుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇంతటి పెద్ద నిర్ణయాలను ఎలాంటి జాప్యం చేయకుండా తీసుకుంటుందని అనుకోలేం.చూడాలి మరి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం రాష్ట్రంలో ఎలాంటి సంచలనాలకు వేదిక కాబోతుందో.

..................................

మానసాని కృష్ణా రెడ్డి
8074124190

## రామునిబండ రామాలయంలో రామకోటి రామరాజుకు సన్మానం



ప్రత్యేక పూజాలు నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు

### శాశ్వతమైంది రామ నామం ఒక్కటే, లిఖించండి

### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

వాస్తవం : జగదేవపూర్

జగదేవపూర్ మండలం జంగంరెడ్డి పల్లెలో వెలిసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి నాడు ప్రత్యేక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాళ్ళో భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులు పాల్గొన్నారు. దేవాలయ ప్రధానర్చకులు జగన్నివాసాచార్యులు, తాజా మాజీ సర్పంచ్ దుబ్బాక కుమార్ ప్రత్యేక పూజలు చేయించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామం అమోగమైనధన్నారు. రామ నామమే ప్రాణమని రామకోటి రామరాజు చేస్తున్న నిర్వీరామ రామభక్తి కృషి అమోగం అన్నారు.రామనామాన్ని లక్షల మంది భక్తులచే లిఖింపజెపించడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. పచ్చని పంట పొలాల మధ్య బండపై వెలిసింది కాబట్టి దీనిని రాముని బండగా ప్రసిద్ధి చెందిందన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా అయ్యప్పస్వామి ఆలయంలో భక్తుల సందడి



వాస్తవం : కాటారం

కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా కాటారం మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయం భక్తుల సందడితో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజామున నుంచే భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, నెయ్యి దీపాలు వెలిగించి భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.ఆలయ ప్రాంగణం దీపాల కాంతులతో కళకళలాడగా, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత శోభాయమానం చేశాయి. మహిళలు, యువత, చిన్నారులు భక్తి ఉత్సాహంతో పాల్గొని కార్తీక దీపోత్సవాన్ని కుటుంబ సమేతంగా జరుపుకున్నారు.కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా అయ్యప్పస్వామి ఆలయం ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయి భక్తుల మనసులను ఆకట్టుకుంది.

# రామునిబండ భక్తజన నిండా

### భక్తులతో కిటకిటలాడిన ఆలయం

### ఆలయ గోపురానికి భూమిపూజ





వాస్తవం : జగదేవపూర్

కోరికలు తీర్చే స్వామిగా భక్తులు కలిసి జంగంరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని బండమీది సీతారాములు ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ప్రతిఏటా కార్తీక పౌర్ణమి రోజు నుండి రెండు రోజులపాటు స్వామి వారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో ఆలయ నిర్వాహకులు, జగన్ మోహన్ చార్యులు, నరసింహచార్యులు వేణుగోపాల చారి, రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో జాతర ఘనంగా ప్రారంభమైంది. ఉదయము నుండి సాయంత్రం వరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నూతనంగా ఆలయ గోపురం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు హాజరు.ఆలయం వద్ద తల స్నానాలు  కోసం భక్తులు పోటీపడ్డారు. మంగళవారం రాత్రి  ఆలయానికి భక్తులు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజామున ఆలయం ముందు ఉన్న గుండంలో  తలస్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. గుండంలో స్నానం చేస్తే సర్వరోగాలు నయం అవుతాయని భక్తుల నమ్మకం. దీంతో తల నీళ్ల కోసం పోటీపడ్డారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు దీపారాధన చేసి మొక్కులు తీర్చుకున్నారు. పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, కొండపోచమ్మ మాజీ చైర్మన్ హనుమంత రెడ్డి, తిగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు , లక్ష్మణ్ రాజ్ తదితరులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జగదేవపూర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## రాజన్న ఆలయం వద్ద అన్నార్తులకు ,భక్తులకు అన్నదానం

### కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదానంతో పాటు అరటిపండ్లు, స్వీట్ల పంపిణీ

### 1657 వ రోజుగా అన్నదానం



వాస్తవం : వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1657 వ రోజుగా బుధవారం వేములవాడ రాజన్న  ఆలయం వద్ద 250 మంది పేదలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు అరటిపండ్లు, స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అన్నదాతలుగా డాక్టర్ వరప్రసాద్ -స్వేత దంపతులు, కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో 100 మందికి, అలాగే కార్తీక పౌర్ణమి సందర్భంగా ఖతార్ లో ఉంటున్న దుర్గ చంద్రశేఖర్- రేణుక దంపతులు, కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో మరో 100 మందికి, ద్వారక శేఖర్ -శ్రీదేవి దంపతులు అందించిన సహకారంతో మినరల్ వాటర్ బాటిల్స్, కోడలు పుట్టినరోజు సందర్భంగా ఉగిలె అమ్మాయి, కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో స్వీట్ల పంపిణీ కార్యక్రమం, గుప్తదాత అందించిన సహకారంతో అరటిపండ్లు, స్వీట్ల పంపిణీ, పుట్టినరోజు సందర్భంగా వజ్జల పద్మ -రాజేందర్ శర్మ దంపతులు,శాశ్వత దాతలు డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు- స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న -సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్- జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ -సాంబశివు దంపతులు, దేవరాజు- ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ -శరత్ చంద్ర దంపతులు, శిరీష -సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, 9246939388 నంబర్ కు సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, గొంగళ్ల రవికుమార్,  వొద్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, నక్క వేణు, సగ్గు రాహుల్, ఉగిలే అమ్మాయి, గౌరవేని దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కందికొండ జాతరలో దొరికినోడికి దొరికినంత దోపిడీ

### పుణ్యం కోసం వస్తే జేబులు ఖాళీ



వాస్తవం : మహబూబాబాద్ కురవి

కార్తిక పౌర్ణమి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలంలో కందికొండ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం కోసం ద్విచక్ర వాహనం ఆటో కారు, ఇతర వాహనాలపై వస్తున్న భక్తుల దగ్గర నుండి మార్గ మధ్యంలో, పార్కింగ్ పేరుతో కొంతమంది యువకులు వాహనాలకు అడ్డం తిరిగి ద్విచక్ర వాహనానికి 50, రూపాయలు,ఆటో, కారు 100, రూపాయల చొప్పున అక్రమ వసూళ్లకు పాల్పడుతు భక్తుల నుండి అందిన వరకు దోచుకుంటున్నారు..పార్కింగ్ పేరుతో భక్తుల నుండి వందల్లో దోపిడీ చేయడం పట్ల భక్తులు మడ్డిపడుతున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం కందికొండ లక్ష్మీ నరసింహా స్వామి పుణ్య క్షేత్రానికి అబివృద్ధి కోసం నిధులు విడుదల చేయలేదా అంటూ మడ్డిపడుతున్నారు... పుణ్యం కోసం వస్తున్న భక్తులకు పార్కింగ్ పేరుతో భక్తుల జేబులు ఖాళీ చేస్తున్నారని స్థానికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు..ఇప్పటికైనా సంబంధించిన అధికారులు పార్కింగ్ పేరుతో భక్తుల నుండి దోపిడీ చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..

# ఐ.టి.ఐ కళాశాల అభివృద్ధికి రూ.1 కోటి నిధుల మంజూరుపై హర్షం వ్యక్తపరిచిన ప్రజలు

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వాకర్స్ సౌకర్యార్థం నూతన వాకింగ్ ట్రాక్,కళాశాలలో హైమాక్స్ లైట్స్ ,టాయిలెట్స్,డ్రైనేజీ,ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కోసం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రభుత్వం తరుపున ?1 కోటి రూపాయల నిధులను మంజూరు చేపించినందుకు వాకర్స్ అసోసియేషన్,పట్టణ ప్రజానీకం ఎమ్మెల్యే విజయరమణ రావు,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెడుతూ ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు నిబద్ధత కలిగిన వ్యక్తి అని అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఐ . టి.ఐ కళాశాలలో నూతన వాకింగ్ ట్రాక్,హైమ్యాక్స్ లైట్లు, టాయిలెట్స్, డ్రైనేజీ వ్యవస్థ,ఇతర అభివృద్ధి పనులకు రూ.



1 కోటి నిధులను మంజూరు చేపించడం గొప్ప విషయమని అన్నారు.ఎమ్మెల్యే విజయరమణ నేతృత్వంలో పెద్దపల్లి పట్టణం,నియోజకవర్గ అభివృద్ధి పథంలోకి దూసుకుపోతోందని వారు కొనియాడారు.అడిగిన వెంటనే ఐ.టి.ఐ కళాశాలను అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే కి వారందరు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ వారు,మాజీ కౌన్సిలర్లు,పెద్దపల్లి పట్టణ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యాభివృద్ధికి కృషి

## ఆదిరెడ్డికి హడుప్సా కీలక బాధ్యతలు
## హనుమకొండ హడుప్సా జిల్లా ఉపాధ్యక్షుడిగా కాశిరెడ్డి ఆదిరెడ్డి



వాస్తవం : భీమదేవరపల్లి
హనుమకొండ జిల్లా అన్ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (హడుప్సా) జిల్లా ఉపాధ్యక్షులుగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన ఎస్ఆర్కే స్కూల్ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హనుమకొండలో జరిగిన హడుప్సా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఆయనను జిల్లా ఉపాధ్యక్ష పదవికి ఎంపిక చేసినట్లు హడుప్సా ప్రకటించింది. ఆదిరెడ్డి గతంలో ఉమ్మడి కరీంనగర్ ట్రస్మ మీడియా ఇంచార్జిగా, వడుప్సా జిల్లా ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర ట్రస్మ ఉపాధ్యక్షుడిగా, 15 సంవత్సరాలుగా భీమదేవరపల్లి మండల అధ్యక్షుడిగా కొనసాగుతూ, విద్యా రంగానికి విశేష సేవలందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలలకు నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, డిజిటల్ ఎడ్యుకేషన్ విస్తరణకై చేసిన కృషి ఆయనకు జిల్లాలో మంచి గుర్తింపును తీసుకువచ్చింది. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆదిరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత పాఠశాలల అభివృద్ధి, ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని అన్నారు. హడుప్సా కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తానని అన్నారు. తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు, జిల్లా చీఫ్ అడ్వైజర్



వర్ధమాన్ జనార్దన్, జిల్లా అధ్యక్షులు తక్కల్లపల్లి బుజ్జిబాబు, నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివా స్ రెడ్డి, శంకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసీ సమావే శంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు, హడుప్సా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

## మనోహర్ రెడ్డి

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ
పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారి ముక్కులు చెల్లించి,నియోజకవర్గ ప్రజలు మరియు రైతులు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు.అనంతరం ఆలయ కమిటీ తరపున దాసరి మనోహర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు.ఆలయ అర్చకులు కూడా దాసరి మనోహర్ రెడ్డి ని ఆశీర్వదించి,వారి సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా



స్థానిక భక్తులు, మాజీ సర్పంచ్ చిట్యాల కిషన్,మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్,బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు కొయ్యడ సతీష్ గౌడ్, సదయ్య, గ్రామ ప్రజలు,బిఆర్ఏస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు రక్షణ కవచం హైడ్రా




వాస్తవం : రాజేంద్రనగర్
కబ్జారాయుళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ ప్రభుత్వ భూములకు హైడ్రా రక్షణ కవచంలా నిలిచిందని మణికొండ మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా దూకుడుతో నగరంలోనే కాకుండా శివారు ప్రాంతాలలో కబ్జారాయుళ్ల చెరలో ఉన్న ప్రభుత్వ భూములకు విముక్తి లభించడంతో హైడ్రాకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలో 5 వందల కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలాలను హైడ్రా స్వాధీనం చేసుకుంది. ప్రజల ఆస్తులను కాపాడినందుకు హైడ్రాకు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానికులు ర్యాలీ నిర్వహించారు. బుధవారం హైడ్రాకు మద్దతుగా ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ ఆర్గబ్ల్యూఏ తరపున మణికొండ మర్రిచెట్టు వద్ద పకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వెస్ట్రన్ ప్లాజా సమీపంలో కబ్జాకు గురైన కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు, పార్కు స్థలాలను హైడ్రా గుర్తించిందని ఆర్గబ్ల్యూఏ అధ్యక్షుడు వంశీ తెలిపారు. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కవచంలా హైడ్రా పనితీరు ఉందని అన్నారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పార్కులను కాపాడినందుకు హైడ్రాకు మణికొండ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక పూర్ణిమ దీపోత్సవాలు



## శివాలయాలలో భక్తుల రద్దీ

వాస్తవం : అందోల్
అధిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో కార్తీక శోభా సంతరించుకుంది. గత 15 రోజులుగా దీపాలు వెలిగిస్తున్న భక్తులు పౌర్ణమి రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో ఉదయం నుండి తమ ఇంటి ముందు కల్లాపులు చల్లి తులసి కోటను అందంగా అలంకరించి తులసి కోట ముందు దీపాలను వెలిగించి ముక్కులు తీర్చుకున్నారు. అలాగే పట్టణంలోని శివాలయాలు శివనామస్మరణలతో కిటకిటలాడాయి. ఉదయం నుండి భక్తులు బార్లు తీరి దర్శనం చేసుకున్నారు. ముఖ్యంగా రాజేశ్వర ఆలయం పార్వతీశాలయం జోగినాథ్ ఆలయం భక్తులతో కిటకిటలా డాయి. అక్కడ భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు దంపతులు తమ ఇంటి ముందు తులసి కోటలో 365 వత్తులు కాల్చి ముక్కులు తీర్చుకున్నారు.

# కమనీయంగా రమణీయంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం

## అంగరంగ వైభవంగా గండి శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం రామన్నపేట గ్రామ శివారు అటవీ ప్రాంతంలోని గుట్టపై వెలిసిన శ్రీ గండి వెంకటేశ్వర ఆలయంలో బుధవారం స్వామి కళ్యాణం కార్తీక పౌర్ణమి సందర్భంగా కమనీయంగా రమణీయంగా అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.గండి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట, చందుర్తి గ్రామాల గ్రామస్తుల సహకారంతో కనుల పండవగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి ఆయాచితుల పవన్ కుమార్ శర్మ, శ్రవణ్ కుమార్ శర్మ లు వేదమంత్రాలచే పూజలు నిర్వహించగా రామన్నపేట గ్రామానికి చెందిన పలువురు దంపతులు పూజలు చేసి స్వామివారి కళ్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసంలో కార్తీకం పౌర్ణమి రోజున జరిగే ఈ మహోత్సవానికి చందుర్తి మండల కేంద్రం తో పాటు రామన్నపేట తిమ్మాపూర్, ఆసిరెడ్డిపల్లి, నర్సింగాపూర్, మల్యాల, గ్రామాలకు చెందిన ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో జాతర వాతావరణం నెలకొంది. ఈ మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత మూడు నాలుగు రోజుల నుండి స్వామి వారి కళ్యాణ మహోత్సవ విజయవంతం చేయుటకు అహర్నిశలు కృషిచేసిన ఆలయ కమిటీ సభ్యులు దుమ్మ అంజయ్య, పోతరాజు నాగేశం, తిప్పని అజయ్ కుమార్, పోతరాజు నరేష్, పోతరాజు తిరుపతి, బొడ్డు రాజేష్ లను అభినందించారు.అలాగే ఈ కార్యక్రమానికి ప్రముఖులు సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్ రావు, మాజీ ప్రజా ప్రతినిధులు చిలుక పెంటయ్య, తిప్పని శ్రీనివాస్, బైరగోని రమేష్,బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, నాయకులు ఈర్లపల్లి రాజు, లింగాల మల్లయ్య, సిరికొండ మల్లయ్య, నలుమాసు రవీందర్ రెడ్డి, మార్త గంగాధర్, తిప్పని రాజయ్య, గుడిసె రమేష్, మొగలి రవి, రాజూరి రవీందర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీమ రాజు కనకరాజు, కాంగ్రెస్ నాయకులు చిలుక భూమేష్, దేవుడు మల్లేశం, తిప్పని నరసయ్య, పోతారాజు రవి,ఏఎంసి డైరెక్టర్ లు నాగుల శంకర్,మర్రి కృష్ణ, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి షిరిడి మల్లేశం, వేణుచారి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రామన్నపేట గ్రామస్తుల సహకారంతో ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



వాస్తవం : వలిగొండ

మండలంలోని వివిధ గ్రామాలలోని శివాలయాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘణంగానిర్వహించారు.మండలంలోని సంగెం సమీపంలోని భీమలింగం వద్ద మూసి వాగులో మధ్యన ఉన్న శివలింగానికి అభిషేకాలతో భక్తులు అధికంగా పాల్గొని ప్రత్యేకపూజలునిర్వహించారు.భువనగిరి డీసీపీ అక్షాంశ యాదవ్ పాల్గొని శివయ్యకు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మూసి వాగులో వదిలారు. భక్తులకు నోముల సబిత జంగారెడ్డి సౌజన్యంతో అన్నదానం ఏర్పాటు చేశారు.మండలకేంద్రంలో శ్రీ త్రిశక్తి ఆలయంలో హోమంతోపాటు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణంతో పాటు పార్వతి సమేత ఇష్టకామేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు , ఎస్సై యుగంధర్, బాతరాజు బాల్ నరసింహ, కీసర రాం రెడ్డి, కాసుల కృష్ణ, వరకుప్పల మల్లేశం, సురకంటి మురళీధర్ రెడ్డి, కీసర మల్లారెడ్డి, ఉందాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న నిత్యాన్నసత్రానికి విరాళం



వాస్తవం : వేములవాడ

హైదరాబాద్ వాస్తవ్యులు, తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్- మాలతి దంపతులు, కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని బుధవారం దర్శించుకున్నారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి నిత్యాన్నసత్రానికి లక్ష రూపాయలు విరాళంగా ఆలయ పర్యవేక్షకులు సంజీవ్ కుమార్‌కి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ, పాల్గొన్నారు.

# సమగ్రాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



నెమలి అనిల్ కుమార్

వాస్తవం : ఉప్పల్

మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ ఎస్ వి నగర్ కాలనీ లో సిఎం నిధులతో సీసీ రోడ్డు పనులు ఉప్పల్ కాంగ్రెస్ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో, గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్ కుమార్ చొరవ తీసుకొని సిఎం నిధులతో పనులు గత కొద్ది రోజులుగా శరవేగంగా జరుగుతున్నాయి. బుధవారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్ కుమార్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ,కొద్ది సంవత్సరాలుగా దారి నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీ వాసులు విన్నపం మేరకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం చేయాలి



వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

దళిత క్రైస్తవుల కోసం లక్ష గొంతుల కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలోని జాయిన్ న్యూ లైఫ్ చర్చిలో మిల్లర్,పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్థాపకుడు నేషనల్ ప్రెసిడెంట్ విజయ రాజు గద్దపాటి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ 2007లో జస్టిస్ రంగనాథమిశ్రా కమిషన్ నివేదిక ప్రకారంగా దళిత నేపథ్యంలో ఉన్న క్రైస్తవులకు ఎస్సీ హోదాను మేపరతుగా కల్పించాలని అన్నారు.మతానికి కులానికి లంక పెట్టి చూడడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.మోడీ ప్రభుత్వం జస్టిస్ బాలకృష్ణ కమిటీని వేసి కాలయాపన చేస్తుండడం వల్ల దళిత క్రైస్తవులకు నష్టం జరుగుతుందని తెలిపారు.రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు క్రైస్తవులకు ఎంపీటీసీ,జెడ్పీటీసీ,సర్పంచ్,మున్సిపల్ ఎలక్షన్లలోను సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విజయ రాజు కి క్రైస్తవ సమాజ సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐసిఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ శాంతి కుమార్,మేషక్ పాల్,పాస్టర్స్ దివాకర్,ఎన్. అశోక్,లూకా,ఇన్జమ్ దేవిడ్,మధు అశోక్,సుధాకర్ యేసు రత్నం,అబ్రహం,ఆదిత్య,రవి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మత్స్యగిరి ఆలయంలో పూజలు



వాస్తవం : వలిగొండ

మండలంలోనివెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరిలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు బుధవారం ద్వారతోరణ, ధ్వజకుంభ ఆరాధన ,మూర్తికుంభఆరాధన,చతుస్థానార్చన,నిత్యహోమాలు, ద్వారాతోరణ బలి,శ్రీ గరుడవాహనంమాడవీధులలో కళాకారుల నృత్య ప్రదర్శనలతో ఊరేగింపుగా స్వామివారి తోట్కొని వెళ్ళి చక్రతీర్థము (చక్రస్నానం), నివేదన, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు.కూచిపూడి ఆర్ట్ అకాడమీ & శారదా కూచిపూడి ఆర్ట్ అకాడమి హైదరాబాద్, నాసియ కూచిపూడి ఆర్ట్ అకాడమి నల్లగొండ కళాకారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన,జానపద నృత్యాలు, నాటక ప్రదర్శన నిర్వహించారు.కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలు, వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓకృష్ణారెడ్డి,కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి,ధర్మకర్తల, అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

# జిడికె 11ఎ గని,కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి...!

## ఏ ఐ టీయు సి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

**వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి**



సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11ఎ,గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి,మడ్డి.ఎల్లా గౌడ్ గని మేనేజర్ ను కోరారు.బుధవారం ఆయన మేనేజర్ ను కలిసిన అనంతరం మాట్లాడుతూ ముఖ్యంగా గని లో పని స్థలాల్లో గాలి సరఫరా సరిగా లేకపోవడం, వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,యాజమాన్యం మెరుగైన గాలి,సరఫరా చేయకుండా కార్మికులను విధులు నిర్వహించాలని,ఒత్తిడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు, వెంటనే యాజమాన్యం స్పందించి గాలి సరఫరా మెరుగ్గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా, కార్మికుల కు తగినన్ని పని ముట్లు ఇవ్వడం లేదని, పని ముట్లు పూర్తి స్థాయిలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా కార్మికులు విధులకు వెళ్ళే సమయంలో,చైర్ కారు లు సరిపడా లేవని,వారు పని చేసే స్థలాలకు వెళ్ళేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చైర్ కారుల,సంఖ్య పెంచేందుకు చర్యలు, తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గని మేనేజర్ స్పందించి వారంలో ఇట్టి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా,ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జి.ఎం.కమిటి సభ్యులు సిద్దమల్ల రాజు,పిట్ సెక్రటరీ నాయిని శంకర్,సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు ఎం చక్రపాణి తో పాటు మైన్స్,సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి ఊరేగింపు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కార్తీక పౌర్ణమి ఘనంగా వేణుగోపాలస్వామి రథోత్సవం .వేణుగోపాల స్వామి ఘనంగా ఊరేగింపు. ఎల్లారెడ్డిపేట మండల .వివిధ మండలాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు. బ్రాహ్మణులచే వేదమంత్రాలతో వేణుగోపాల స్వామి ఊరేగింపుగా గుడి నుండి.వేణుగోపాల స్వామి సత్యభామను .ఊరేగింపుగా బయలుదేరి  భక్తులను కనువిందు చేస్తూ ఊరేగించారు. ఎల్లారెడ్డిపేట దేవస్థాన కమిటీ .భక్తులకు సౌకర్యాలు మెరుగుపరుస్తూ వివిధ జాగ్రత్తలు పాటించారు.ఎల్లారెడ్డిపేట ఎస్సై రాగు హెగ్డే రెడ్డి . బందోబస్తు సిఐ.శ్రీనివాస్ గౌడ్. డి.ఎస్.పి ఆధ్వర్యంలో. ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడ్డారు. వేలంపాటలో లడ్డు రాత్రి పదకొండు 30 నిమిషాలకు వేళము దక్కించుకుని వారికి అందజేయబడును. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేణుగోపాలస్వామి దర్శనం చేసుకున్నారు.వివిధ మండలాల నుండి వచ్చిన భక్తులకు వేణుగోపాలస్వామి దేవస్థాన కమిటీ కృతజ్ఞతలు తెలిపినారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్‌కు ఓటమి భయం

## సర్వేలోనూ కారుదే హవా సెటిలర్ల మద్దతు బిఆర్ఎస్ కే

**వాస్తవం : నర్సాపూర్**



జూబ్లీహిల్స్‌లో వెనుకబడిపోయిన కాంగ్రెస్... బిఆర్ఎస్ ను ఎలాగైనా నిలువరించడానికి అపసోపాలు పడుతున్నది. హామీలు మరిచిన కాంగ్రెస్ సర్కార్ ప్రజలను మోసం చేసిందని అందుకే కాంగ్రెస్ ను ఓడించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మాగంటి సునీత గోపీనాథ్ గెలుపే లక్ష్యంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఎర్రగడ్డ డివిజన్లో డోర్ టు డోర్ ప్రచారం కార్యక్రమం చేశారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా నిర్వహించిన కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను విస్మరించిందని విమర్శించారు మహిళలకు 2500 విద్యార్థులకు స్కూటీలు షాదీ ముబారక్ కల్యాణ లక్ష్మి పథకాలకు ఇస్తామన్న తులం బంగారం గురించి కాంగ్రెస్ నాయకుల్ని నిలదీసి ప్రశ్నించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి లేనే లేదని.. బి ఆర్ ఎస్ చేసిన అభివృద్ధి కనిపిస్తుందని చెప్పారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తో కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న రమ్యరావు



**వాస్తవం : జూబ్లీహిల్స్**

ఉపఎన్నిక( జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగే )లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా కీలకమైన కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం గాంధీ భవన్‌లో జరిగింది.కమిటీ చైర్ పర్సన్, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, చైర్ పర్సన్ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు.7 డివిజన్ల ఇంఛార్జిలు, చైర్మన్‌లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ ఏకమై “నవీన్ యాదవ్ గెలుపు – కాంగ్రెస్ గెలుపు” అనే ఏకైక లక్ష్యంతో కట్టుబడి పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, “జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పై అపారమైన నమ్మకం ఉంచారు.ఈ నమ్మకాన్ని కాపాడుకుంటూ, ప్రతి డివిజన్‌లో సమన్వయంతో పనిచేసి, నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నదే మా సంకల్పం” అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మితో టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ  జాయింట్ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రమ్య రావు పాల్గొన్నారు.

# ఆస్తులు తీసుకొని అన్నం పెట్టరట..!

## ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన వృద్ధ దంపతులు

**వాస్తవం : భీమదేవరపల్లి**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు మట్టెడ ఆదాం%-%లక్ష్మి గోడు హృదయ విదారకంగా మారింది. తమ ఐదు ఎకరాల భూమిలో నాలుగు ఎకరాలను ఇద్దరు కుమారులు రవి, దేవేందర్ పేర్లకు మార్చి, మిగిలిన భాగాన్ని అప్పులు తీర్చడం, కూతురి వివాహానికి వినియోగించారని తెలిపారు.వృద్ధాప్యంలో తాము బాగోగులు చూసుకుంటామని కుమారులు మాట ఇచ్చినా, ఇప్పుడు పరిస్థితి మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద కుమారుడు రవి మాత్రమే చూసుకుంటుం డగా, చిన్న కుమారుడు దేవేందర్, కోడలు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. తినడానికి కూడా పట్టెడు అన్నం పెట్టడం లేదు, వంట చేసుకుని తినాల్సి వస్తోంది. అనారోగ్యంగా ఉన్నా ఆస్పత్రికి తీసుకెళ్లడం లేదు, అని వృద్ధురాలు కన్నీళ్లతో ఆర్డీవో కార్యాలయంలో గోడు వెల్లబోసుకుంది.మేము కష్టపడి సంపాదించిన భూమిని తీసుకుని ఇప్పుడు మమల్ని పట్టించుకోవడం లేదు. మా భూమి మళ్లీ మా పేర్లకే పట్టా చేయండి అని వృద్ధ దంపతులు విజ్ఞప్తి చేశారు.వారి విన్నపం విని ఆర్డీవో సానుభూతి వ్యక్తం చేసి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# చేవెళ్ల రోడ్డు ప్రమాద బాధితురాలిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే



వాస్తవం : ఉప్పల్

బస్సు ప్రమాదం ఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి జరిగిన ప్రమాదంలో గాయపడిన కాప్రా డివిజన్ సాయి బాబా నగర్ కి చెందిన తాడెం వెన్నెల జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి చికిత్స పొందుతున్నారు. బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,తాడెం వెన్నెల తాండూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది తెలిపారు. అధికారులతో మాట్లాడి హాస్పిటల్ లోఅయ్యే ఖర్చు ప్రభుత్వం మై భరిస్తుందని,ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన రహదారి భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, ప్రసాద్ గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



వాస్తవం : ఉప్పల్

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని, మ్యాన్హోల్స్ చుట్టూ కాంక్రీట్ వేసి దృఢంగా ఉండేలా చూడాలని, హెవీ వెహికల్స్ వచ్చినప్పుడు తొందరగా పాడవకుండా ఉంటుందని రోడ్డు నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అధ్యక్షులు మల్లేష్ గౌడ్,దాస్,మురళీ చారి,నవీన్,తదితరులు పాల్గొన్నారు.






# అర్ధరాత్రి గంజాయి బ్యాచ్ హల్చల్



వాస్తవం : రాజేంద్రనగర్

నిత్యం గంజాయి బ్యాచ్ల ఆకృత్యాలు ఏదో ఒక చోట బయట పడుతూనే ఉన్నాయి. తాజాగా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్తాపూర్ ఎర్రబోడలో గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది.దాడి విషయమై స్థానికులు మాట్లాడుతూ... ఎర్రబోడలో ఆలయం మెట్ల మీద బుధవారం తెల్లవారుజాము వరకు కూర్చొని కొందరు గంజాయి సేవిస్తున్నారని అన్నారు. ఈ తంతు ఒక్కరోజు కాదని నిత్యం ఇలానే జరుగుతుందని సూచించారు. అంతేకాకుండా మద్యం మత్తులో ఒక కారు అద్దాలు ధ్వంసం చేసి హల్ చల్ చేశారు. ఈ విషయమై ప్రశ్నించిన కారు యజమానితో దురుసుగా ప్రవర్తించారు. నాకు పగలగొట్టాలనిపించింది అందుకే పగులగొట్టాను అని గంజాయి బ్యాచ్ వ్యక్తి దురుసుగా సమాధానం చెప్పి యజమాని పైనే ఎదురుదాడికి యత్నించాడు. మహిళలతోనూ అసభ్యంగా ప్రవర్తించారని వెకిలి సైగలతో మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి బ్యాచ్ హల్చల్ విషయమై పోలీసులకు సమాచారం అందించినా ఘటనా స్థలానికి పోలీసులు రాలేదని వాపోయారు. పోలీసుల తీరుపై ఎర్రబోడవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంజాయి బ్యాచ్ పై కేసులు నమోదు కాకుండా పలువురు నాయకులు జోక్యం చేసుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి నిర్లక్ష్యం వహించిన పోలీసులతో పాటు గంజాయి బ్యాచ్ పై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి కి తీవ్ర గాయాలు

## ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో మూడపల్లి వాసికి గాయాలు



వాస్తవం : చందుర్తి

??వేములవాడ రూరల్ మండలం హన్మజీపేట గ్రామ శివారులో మంగళవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం వాటిల్లింది.రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన దేవయ్య (58) అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.దేవయ్య హన్మజీపేట నుండి తన స్వగ్రామమైన మూడపల్లికి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా, ఈ ప్రమాదం చోటు చేసుకుంది. రెండు బైకులు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో దేవయ్య రోడ్డుపై పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. రుద్రంగికి చెందిన 108 అంబులెన్స్ సిబ్బంది, ఈఎంటీ ప్రశాంత్ కుమార్, పైలట్ నరేందర్ తక్షణంసంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు గాయపడిన దేవయ్యకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరంమెరుగైన వైద్యం కోసం ఆలస్యం చేయకుండా బాధితుడిని వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ?ప్రస్తుతం దేవయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని పోలీసులు వాహనదారులకు సూచించారు.ప్రతి వాహనదారులు తప్పక హెల్మెట్ ధరిస్తే ఇలాంటి ప్రమాదాలు జరగవని పోలీసులు సూచిస్తున్నారు.

# ఆర్థిక సాయం అందించిన పిఎస్ఆర్



వాస్తవం : ఎండపల్లి

వెలగటూరు మండలం శాఖాపూర్ గ్రామానికి చెందిన తనుగుల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బీ ఫార్మసీ చదువుతున్న అతడి కుమార్తె వైశాలికి ఉన్నత చదువులకు ఆర్థికంగా ఆటంకం ఏర్పడగా ఈ మేరకు అభిమానుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు వైశాలికి రూపాయ లు 20,000 వేలు ఆర్థిక సాయం అందించి వారి కుటుం బానికి బాసటగా నిలిచారు. ఆర్థిక సాయం అందించినం దుకు పి ఎస్ ఆర్ కు వైశాలి కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు.




# కార్తీకమాసం సందర్భంగా అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

## వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన భక్తులు
## దీపారాధన, దీప దానం, గోపూజ కార్యక్రమల్లో పాల్గొన్న భక్తులు






వాస్తవం : ధర్మారం

కార్తీక పౌర్ణమి సందర్భంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గోపుజా నిర్వహించారు. వివిధ జిల్లాలు, మండలాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా తరలి వస్తున్నా భక్తులకై ఆలయ వ్యవస్థాపకులు తాటిపెల్లి సునీత ఈశ్వర్ కి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్తీక పౌర్ణమి నాడు కృత్తికా నక్షత్రం ఉండటం వల్ల ఈ మాసానికి కార్తీక మాసం అని పేరు. అటు హరికి ఇటు ఈశ్వరుడికి మరోపక్క వారిద్దరి తనయుడైన అయ్యప్పకి ఎంతో ప్రీతికరమైన మాసం ఇది. నది స్నానం ఉపవాసం దీపారాధన దీపదానం సాలగ్రామ పూజ వల సమారాధనలు ఈ మాసంలో ఆచరించదగ్గ విధులు. సూర్యోదయానికి ముందే స్నానమాచరించి నియమ నిష్ఠలతో ఉపవాసం ఉండి తులసి కోటలో ఉసిరి కొమ్మను నాటి తులసి కోట ముందు మహిళలు నియమనిష్టలతో ధూప దీప నైవేద్యాలను సమర్పించి 365వత్తులను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. సంవత్సర కాలంలో చేయలేని పూజలు సైతం కార్తీక మాసంలో 365 వత్తులను వెలిగించడంతో పూజ ఫలితం లభిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. గుడికి వెళ్లి దీపం వెలిగిస్తే పుణ్యపదం. కార్తీక పౌర్ణమి నాడు పగలంతా ఉపవాసం ఉండి రుద్రాభిషేకం చేసి శివాలయంలో కానీ అయ్యప్ప స్వామి ఆలయంలో కానీ 365వొత్తులను ఆవు నెయ్యితో వెలిగిస్తే సమస్త పాపాలు భస్మపటలం అవుతాయని సర్వ సౌఖ్యాలను అధిగమించి అత్యంత పుణ్యలోకాలు పొందుతారని కార్తీక పురాణంలో అనేక కథలు ఉన్నాయి. అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్బంగా ప్రత్యేక పూజలు చేసి దీపం దానం ఇవ్వడం,ఆలయ ప్రాంగణంలో రావి చెట్టు ముందు దీపాలు వెలిగించడం,గోశాలలో దాన, గోవులను దానం ఇవ్వడం, గోపూజ చేయడం వల్ల అయ్యప్ప స్వామి కరుణాకటాక్షల భక్తులపై ఎల్లప్పుడు ఉండి శని పిడల నుండి శాశ్విత విముక్తి దొరుకుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. సకల దేవతలు కొలువైన ఆలయం అయ్యప్ప స్వామి ఆలయం నా పేరు గంగుల గీత...కార్తీక మాసం సందర్బంగా ప్రత్యేక పూజలు చేయడానికి కుటుంబంతో తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నాం. వారం రోజులకు ఒక్కసారి బుధవారం రోజున విధిగా స్వామి వారి ఆలయానికి వచ్చి గోపుజా కార్యక్రమంలో పాల్గొనడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉండి కోరిన కోర్కెలు నెరవేరుతున్నాయి. ఏ ఆపద వచ్చిన ఆ స్వామి వారి కరుణాకటాక్షలు మాపైన ఉంటాయని ప్రగాఢ నమ్మకం. కార్తీక మాసం సందర్బంగా తరలి వచ్చే భక్తులకై ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకులు తాటిపెల్లి సునీత ఈశ్వర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు..




